రైతులను దోపిడీ చేస్తే సహించేది లేదు

• ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

వీపనగండ్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి

వీపనగండ్ల, నవంబర్ 12 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాల రశీదును తప్పకుండా రైతులకు అందించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రం తోపాటు మండలంలోని గోవర్ధన గిరి, సంగినేనిపల్లి, కల్వరాల, పుల్గర్ చర్ల గ్రామాల్లో ధాన్యం కొను గోలు కేంద్రాలను ప్రారంభించారు. గోవర్ధన గిరిలో సబ్‌స్టేషన్ ఏర్పాటు, వీపనగండ్ల నుంచి బెక్కెం గ్రామానికి బీటీ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం పుల్గర్‌చర్లలో రూ.20లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తూంకుంట సింగిల్‌విండో చైర్మన్ రామస్‌గౌడ్, ఆర్డీవో ఉమా దేవి, ఏపీఎం బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు..

పాన్‌గల్,నవంబర్12 : రైతులు దళారులను నమ్మిమోసపోవద్దని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంతోపాటు బుసిరెడ్డిపల్లి, చింతకుంట, అన్నారం, గోప్లాపూర్ గ్రామాల్లో వరి కొను గోలు కేంద్రాలను ప్రారంభించారు.

గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

• వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, నవంబర్ 12 : గ్రూప్-3 పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించున్న గ్రూపు-3 పరీక్షల నిర్వహణకు సంబంధించి డిపార్ట్ మెంటల్, ఐడెంటిఫికేషన్, రూట్ ఆఫీసర్లు, ప్లయింగ్ స్క్వాడ్లను నియమించి వారి బాధ్యతలపై అవగాహన కల్పించారు. జిల్లాలో మొత్తం 8,312 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని, వనపర్తి, కొత్తకోటలో కలిపి 31 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, ఇతర మౌలిక వసతులను కల్పించాలన్నారు. సెల్‌ఫోన్‌కు కేవలం చీఫ్ సూపరింటెండెంట్ మాత్రమే అనుమతి ఉంటుందని, చాంబర్ దాటి బయటకు తీసుకెళ్లవద్దన్నారు. మిగతా అభ్యర్థులు, అధికారులెవరూ తీసుకెళ్లరాదన్నారు. పరీక్ష కేంద్రానికి గుర్తింపు కార్డును తీసుకొని రావాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, రిజినల్ కో-ఆర్డినేటర్ రామ్మన్ షేన్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి..

మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఏపీఎం, డీపీఎంలను ఆదేశించారు. మంగళవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి కలెక్టర్ హాజర య్యారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు బ్యాంక్ లింకేజీ రుణాలు, సూక్ష్మ సంస్థలు, పాడి పరిశ్రమ, పౌల్ట్రీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు వంటి పథకాలు ఆశించిన స్థాయిలో గ్రౌండింగ్ కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో పథకాన్ని మండలాల వారీగా వారు ఇప్పటి వరకు సాధించిన లక్ష్యాలు , వెనుబడి పోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

గోపాల్‌పేట, నవంబర్ 12 : సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం మండలంలోని తాడిపర్తి, చెన్నూరులో పర్యటించి సర్వేను పరిశీలించారు. తప్పులు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ప్రజలు సర్వే సిబ్బందికి సమాచారాన్ని అందించి సహకరించాలన్నారు. అనంతరం చెన్నూరులో పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొను గోలు కేంద్రాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట సివిల్ సప్లయ్ అధికారి కాశీ విశ్వనాథ్, తాసీల్దార్ తిలక్ కుమార్ రెడ్డి ఎంపీడీవో శంకర్ ఉన్నారు.

ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు రానీయొద్దు

పెద్దమందడి, నవంబర్ 12 : ధాన్యం కొను గోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసు కోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు నిర్వాహకులకు సూచించారు. మంగళవారం మండలంలోని మనిగిల్లలో కొను గోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అధికారులు, రైతులతో కొను గోలు ప్రక్రియను అడిగి తెలసుకున్నారు. ధాన్యం కొను గోలు సమాచారాన్ని యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఎఫ్‌ఏక్యూ నిబంధనలు,నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు.

మనిగిల్లలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

చట్టబద్ధమైన దత్తతపై అవగాహన అవసరం

వనపర్తి టౌన్, నవంబర్ 12 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో మంగళవారం బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో చట్టబద్ధమైన దత్తతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మమ్మ హాజరై మాట్లాడుతూ సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ(కారా) , మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ దేశంలో చట్టపరమైన దత్తతలను ప్రోత్సహించడానికి నవంబర్‌ను జాతీయ దత్తత అవగాహన నెలగా జరుపుకొంటుందన్నారు. ప్రభుత్వం తరపున అనాథలు, వదిలివేసిన, పారవేసిన, సరెండర్ చేసిన పిల్లలను బాలల సంక్షేమ సమితి ద్వారా దత్తతకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎవరైనా పిల్లలు లేని తల్లిదండ్రులు కావాలనుకుంటే కారా వెబ్‌సైట్ ద్వారా పిల్లల కోసం దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ విష్ణు, డీసీపీవో రాంబాబు, ప్రొటెక్షన్ ఆఫీసర్ సురేందర్, కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా రూనీ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, M RAGHUVEER, S/o. Hanmanthu, R/o. H.No. 1-74/1, Thipraspalle, Utkoor, Mahabubunagar, Telangana-509 311. Changed My Son Name from M.TEJA to MAKTHAL VEDANSH.

NT-338954

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

మహిళలకు అండగా 'భరోసా' కేంద్రాలు

• జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్



భరోసా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్ సంతోష్, ఎస్పీ శ్రీనివాస్‌రావు

గద్వాల, నవంబర్ 12 : భరోసా సెంటర్ ద్వారా మహిళలకు రక్షణతోపాటు న్యాయం చేస్తున్నట్లు కలెక్టర్ సంతోష్ తెలిపారు. మంగళవారం పట్టణంలో నూతనంగా నిర్మించిన భరోసా సెంటర్‌ను ఎస్పీ శ్రీనివాస్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సంరక్షణ కోసమే భరోసా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు, బాలికలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టేం దుకు, పోక్సో కేసులను పరిష్కరించేందుకు కృషి చేయడం జరు గుతుందన్నారు. భరోసా సెంటర్ నిర్మాణానికి మెగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూ.2.10కోట్లు వెచ్చించడం అభినంద నీయమన్నారు. అనంతరం ఎస్పీ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఉమెన్స్ వింగ్ ఆధ్వర్యంలో న్యాయ సలహాలు, వైద్యం, సైకాలజీ తదితర అంశాలపై భరోసా కేంద్రాలు పనిచేస్తాయన్నారు. నిరాధరణకు గురైన మహిళలు, బాలలకు భరోసా కల్పించేందుకు గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోక్సో కేసుల అనంతరం విచారణ కోర్టులో న్యాయం జరిగే వరకు బాధితుల బాగో గలు చూస్తారన్నారు. ఇప్పటి వరకు 195 కేసులు నమోదు కాగా, 158 పోక్సో కేసులు ఉన్నాయని, అన్నింటికీ కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు.197 మంది బాధిత మహిళలకు రూ.35లక్షలు ఇప్పించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మెగా కంపెనీ ఆసో షియేట్ జనరల్ మేనేజర్ నాగరాజు, అదనపు కలెక్టర్ నర్సింగరావు, అడిషనల్ ఎస్పీ గుణశేఖర్, సంక్షేమశాఖ అధికారి సుధారాణి, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి..

గద్వాల, నవంబర్ 12 : జిల్లా వ్యాప్తంగా ఇంటింటి సమగ్ర సర్వేను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమగ్ర సర్వే తీరును సంబంధిత అధికారులతో సమీక్షించారు. మండలాల వారీగా ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లలో సర్వే పూర్తి చేశారని అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే తాసీల్దార్, మండల ప్రత్యేకాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. తప్పులు లేకుండా సర్వే నమోదు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 12 : ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ తెలిపారు. మంగళవారం ఎర్రవల్లి మండల పరిధిలోని తిమ్మాపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణతో కలిసి పరిశీలించారు.

కళాశాలను తనిఖీ చేసిన నోడల్ అధికారి

గద్వాల టౌన్, నవంబర్ 12 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఇంటర్ కళాశాలను నోడల్ అధికారి హృదయరాజు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చేలా చూడాలన్నారు. ఉత్తీర్ణత శాతం పెంచాలని సూచించారు. కళాశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పద్మ, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపన్యాస పోటీలు

మల్దకల్, నవంబర్ 12 : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి ఉపన్యాస పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో సురేశ్ మాట్లాడుతూ ఉపన్యాస పోటీలతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరు గుతుందన్నారు. మొదటి బహుమతి స్పందన, ద్వితీయ బహుమతి మంజుల గెలుపొందారు.

ఆకట్టుకున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

పండ్లు, కూరగాయల వేషధారణతో విద్యార్థులు

వనపర్తి టౌన్, నవంబర్ 12 : జిల్లా కేంద్రంలోని రాక్‌వుడ్స్ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకున్నది. పంచాయతీరాజ్ ఏఈ బొజ్జిల్, రాక్‌వుడ్స్ విద్యాసంస్థల చైర్మన్ రామానాయుడు, సీఈవో సుబ్రమణ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు 600 ప్రదర్శనలు ఏర్పాటు చేయగా, పలువురు తిలకించారు.

అలంపూర్‌లో కార్తీకశోభ

కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

అలం పుల్ చౌరస్తా, నవంబర్ 12 : కార్తీకమాసం సందర్భంగా అలంపూర్ అలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుంగభద్ర నదిలో పుణ్యస్నానాలు ఆచరించి దీపాలు వెలిగించారు. శైవ క్షేత్రంలో భక్తులు అభిషేకాలు, అర్చనలు చేశారు. జోగులాంబ అమ్మవారికి అర్చనలు, కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించారు.

దుకాణాల వేలం వాయిదా

ధరూరు, నవంబర్ 12 : శ్రీశ్రీశ్రీ పెద్ద చింత రేవుల ఆంజనేయస్వామి ఆలయానికి సంబంధించిన దుకాణాల వేలంపాట ఈ నెల 25వ తేదీకి వాయిదా పడినట్లు ఆలయ చైర్మన్ గిరిపాదరావు తెలిపారు.

నేడు రక్తదాన శిబిరం

ఆత్మకూరు, నవంబర్ 12 : ఆత్మకూరు జూనియర్ కళాశాల ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వివేకానంద సేవాసమితి ప్రతినిధులు ప్రభాకర్‌రావు, సంతోష్‌కుమార్, బాలు మంగళవారం ప్రకటనలో తెలిపారు.

పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యం

పోలీస్ సిబ్బందికి కిట్ ఆర్టికల్ పంపిణీ చేస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

• వనపర్తి ఎస్పీ రావుల గిరి ధర్

వనపర్తి టౌన్, నవంబర్ 12 : క్షేత్రస్థాయిలో పనిచేసే పోలీసు సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఉంటుందని వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ పోలీస్ సిబ్బందికి కిట్ ఆర్టికల్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు చలి, వాన, ఎండాకాలాల్లో విధులు నిర్వహించే పరిస్థితులు ఉంటాయన్నారు. శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వులెన్ జాకెట్, వులెన్ బ్లాంకెట్స్, మస్కిటోనెట్, టీషర్ట్స్‌లను సిబ్బందికి పంపిణీ చేశామన్నారు. పోలీసుల తోపాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, సైబర్‌క్రైం డీఎస్పీ రత్నం, సాయుధదళ రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, సీఐలు కృష్ణ, రాంబాబు, శివకుమార్, సుదర్శన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మెరుగైన సేవలందించాలి..

వర్టికల్స్ పని తీరు మెరుగుపరిచి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ రావుల గిరిధర్ సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో రిసెప్షన్, స్టేషన్ రైటర్లు, కోర్టు కానిస్టేబుళ్లు, సీసీ టీఎన్ఎస్ ఆపరేటర్లు, వర్టికల్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాలను అరికట్టడం కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నామన్నారు. నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా సైబర్ క్రైం బాధితులు ఎక్కడికి వెళ్లాల్సిన అసవరం లేకుండా నేరుగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. దీనిపై అవగాహన లేని వారు టోల్ ఫ్రీ 155260 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు తెలుసు కొని పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, డీఎస్పీ వెంక ట్రేశ్వర్‌రావు, సైబర్ క్రైం డీఎస్పీ రత్నం, సీఐలు రత్నం, కృష్ణ, రాంబాబు, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ నరేశ్, డీసీఆర్బీ ఎస్సై రవిప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు..

శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించి పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకున్నారు.

న్యాయసేవలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

మాట్లాడుతున్న న్యాయాధికారి మిథున్ తేజ

అలంపూర్ చౌరస్తా, నవంబర్12 : న్యాయసేవల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని న్యాయాధికారి మిథున్ తేజ అన్నారు. మంగళవారం న్యాయసేవల దినోత్సవం సందర్భంగా అలం పుల్ కోర్టు అవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి న్యాయాధికారి మిథున్ తేజ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు తిమ్మారెడ్డి, నారాయణరెడ్డి, నాగరాజు యాదవ్, ఆంజనేయులు, గజేంద్ర, యుద్ర బాషా, అప్రోజ్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం..

వనపర్తి టౌన్, నవంబర్ 12 : చట్టాలపై అవగాహన అవసరమని న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి రజిని అన్నారు. జిల్లా కేంద్రంలోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.3 లక్షల లోపు ఆదాయం ఉన్న వారందరికీ ఉచిత న్యాయ సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 15100కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమం లో న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు కృష్ణ య్య, హెచ్ఎం గాయత్రి, ఉపాధ్యాయులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం

గోపాల్‌పేట, నవంబర్ 12 : మండలంలోని ఏదుట్లకు చెందిన సునీత(24) మూడో కాన్పు కోసం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. ఆరోగ్య పరిస్థితి బాగాలేక పోవడంతో మంగళవారం ఆమెను వనపర్తి జిల్లా ప్రభుత్వ దవాఖానకు రెఫర్ చేశారు. అంబులెన్స్‌లో దవాఖానకు తరలిస్తుండగా మార్గ మధ్యంలో నొప్పులు రావడంతో అంబులెన్స్ సిబ్బంది యశోద, ఫ్లైలెట్ ఉస్మాన్‌కు సాధారణ కాన్పు చేశారు.

జిల్లా కమిటీ సభ్యుడిగా వెంకట్రాములు



మదనాపురం, నవంబర్ 12 : సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడిగా అజ్జకొల్లుకు చెందిన వెంకట్రాములు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పార్టీ నాయకులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. వీపనగండ్లలో 10, 11 తేదీల్లో జరిగిన మహాసభలలో ఈ మేరకు ఎన్నుకున్నట్లు తెలిపారు.

తప్పుల్లేకుండా వివరాలు నమోదు చేయాలి

మల్దకల్, నవంబర్ 12 : మండల కేంద్రంతోపాటు మండలంలోని నేతోనిపల్లి, సద్దలోనిపల్లి గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వేను జెడ్పీ సీఈవో కాంతమ్మ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబ వివరాల్లో ఎలాంటి తప్పులు లేకుండా ఎనిమినేటర్లు సేకరించాలన్నారు. ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అంజనేయరెడ్డి, ఎంపీవో రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గట్టులో..

గట్టు, నవంబర్ 12 : మండలంలోని గొర్లకాన్‌దొడ్డిలో మండల ప్రత్యేకాధికారి చెన్నయ్య సర్వే ప్రక్రియను పరిశీలించారు.

పాన్‌గల్‌లో..

పాన్‌గల్,నవంబర్12 :మండలంలోని దవాజీపల్లిలో మంగళవారం సమగ్ర కుటుంబ సర్వే కొనసాగింది. ఎంపీడీవో గోపాల్‌రావు సర్వేను పరిశీలించారు.

ప్రతి ఇంటిని సర్వే చేయాలి..

అలం పుల్ చౌరస్తా, నవంబర్ 12 : ఉండవెల్లి మండలం కంచుపాడు, ఉండవల్లి, చిన్న ఆముదాలపాడు, బొంకురులో సర్వేను ఎంపీడీవో తిరుపతన్న పరిశీలించారు.

లింగాన్‌వాయిలో సర్వేను పరిశీలిస్తున్న జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో భాగ్యలక్ష్మి

పకడ్బందీగా చేపట్టాలి..

అలం పుల్ చౌరస్తా, నవంబర్ 12: గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం అలం పుల్ మండలంలోని లింగన్‌వాయి, క్యాతూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు.

సమగ్ర కుల గణన పారదర్శకంగా చేపట్టాలి

అయిజ, నవంబర్ 12 : ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు తాసీల్దార్ జ్యోతిని కోరారు. మంగళవారం పట్టణంలోని రెవెన్యూ కార్యాలయంలో వారు తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. బీసీ 'బీ' గ్రూపులోని కురువ కులానికి చెందిన వారు ఎస్సీలమని, మాదాసి, మాదారి కురువలమని తప్పుడు సమాచారం ఇచ్చేవారిపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని తాసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆంజనేయులు, నాగరాజు, మారెప్ప, కృష్ణ, వెంకటేశ్, మల్లికార్జున్, సిద్దప్ప పాల్గొన్నారు.

అయిజలో..

అయిజ, నవంబర్ 12 : అయిజ మున్సిపాలిటీతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్యుమరేటర్లు సర్వే పరిశీలించారు. ఎంపీడీవో వెంకటయ్య, తాసీల్దార్ జ్యోతిల పర్యవేక్షణలో ఎన్యుమరేటర్లు సర్వే పరిశీలించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

గద్వాల అర్బన్, నవంబర్ 12 : విద్యార్థులకు వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వాగ్దేవి, కొట్టం, శ్రీవిద్య జూనియర్ కాలేజీల్లో బీఆర్ఎస్వీ విస్తృత స్థాయి సమావేశంలో కాలేటీ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీల ద్వారా విద్యారంగ సమస్యలపై పోరాడాలన్నారు. ఆరు గ్యారెంటీల్లో యువ వికాసం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.5లక్షల విద్యా భరోసా కార్డు ఏమైందని ప్రశ్నించారు. సమావేశంలో బీఆర్ఎస్వీ నాయకులు మాధవ్, గణేశ్, ప్రశాంత్, బషీర్ తదితరులు ఉన్నారు.

జీవోటీ ఫలితాల తర్వాతే విత్తనాలను తీసుకెళ్లాలి

గద్వాల అర్బన్, నవంబర్ 12 : జిల్లాలో అత్యధికంగా విత్తన పత్తిని సాగు చేస్తున్న రైతులపై మధ్యవర్తులు, కంపెనీల దోపిడీ సాగుతున్నదని, ఇలాంటి వారిపై ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సీడ్ పత్తిని పండించిన రైతుల నుంచి శాంపిల్ మాత్రమే తీసుకెళ్లి జీవోటీ ఫలితాల తర్వాత మిగతా పత్తి విత్తనాలను తీసుకెళ్లే వారిని, ప్రస్తుతం మొత్తం పత్తి విత్తనాలను కంపెనీలు తీసుకెళ్లి పాస్, ఫెయిల్ పేరిట రైతులను నిండా ముంచుతున్నారన్నారు. ఈ విధానానికి స్వస్తి చెప్పి కేవలం శాంపిల్ మాత్రమే తీసుకెళ్లి జీవోటీ ఫలితాల్లో పాసైన తర్వాతనే విత్తనాలను తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.

15న విగ్రహాల ఆవిష్కరణ

గద్వాల రూరల్, నవంబర్ 12 : జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఈనెల 15న షాబాద్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను మంగళవారం నిర్వాహకులు విడుదల చేశారు. కార్యక్రమానికి ప్రొఫెసర్ ఖాసీం, బహుజన సేన వ్యవస్థాకుడు కదిరె కృష్ణ పాల్గొం టారన్నారు. కార్యక్రమంలో బహుజన సేన జిల్లా అధ్యక్షుడు దానయ్య, ప్రేమ్‌కుమార్, నాగరాజు, కురుమన్న, సత్యన్న తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

వనపర్తి టౌన్, నవంబర్ 12 : ధాన్యం కొను గోళ్లలో వేగం పెంచాలని సీపీఐ పట్టణ కార్యదర్శి రమేశ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 319 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు లెక్కలు చెప్పి నవంబర్ 11వ తేదీ వరకు కేవలం 235 కొను గోలు కేంద్రాలను మాత్రమే ప్రారంభించారన్నారు. అందులో కేవలం 8కేంద్రాల్లో మాత్